విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

కౌలు రైతులకు గుర్తింపు కార్డులివ్వాలి

మే 30న కౌలు రైతు సంఘం ఏలూరు జిల్లా మహాసభ

విశాలాంధ్ర-ఏలూరు: మే 30న ఏలూరు జిల్లా చింతలపూడిలో కౌలు రైతు సంఘం ఏలూరు జిల్లా మహాసభ జరుగుతుందని రైతు సంఘం రాష్ట్ర నాయకులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ తెలిపారు. మంగళవారం ఏలూరులో సిపిఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏలూరు జిల్లా సమితి సమావేశం ఏపి రైతు సంఘం నూజివీడు నియోజకవర్గ కన్వీనర్ రాయంకుల లక్ష్మణరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డేగా ప్రభాకర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో కౌలు రైతులు గణనీయమైన పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం తెలుపుతున్న లెక్కల ప్రకారం రాష్ట్రంలో 26 లక్షల మంది కౌలు రైతులు ఉన్నారన్నారు. వ్యవసాయ రంగాన్ని రక్షిస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం కౌలు రైతుల సమస్యలను పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేసిన ఫలితంగా ప్రభుత్వం కేవలం లక్షన్నర మందికి మాత్రమే గుర్తింపు కార్డులు ఇచ్చి చేతులు దులుపుకుందని విమర్శించారు. ప్రభుత్వం తక్షణం కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, రైతు సంఘం జిల్లా నాయకులు దొంతా కృష్ణ, రైతులు నాగేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌బికెల ద్వారా ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు చేయాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య

ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు చేయాలని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సమావేశం రైతు సంఘం జిల్లా కన్వీనర్ రాయంకుల లక్ష్మణరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న కృష్ణ చైతన్య మాట్లాడుతూ ప్రభుత్వం నేరుగా ఆర్బికేల ద్వారా పండించిన మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు చేస్తామని చెబుతూ కాలయాపన చేస్తుందని విమర్శించారు. రైతులు దళారీ ల ద్వారా విక్రయించడం వలన క్వింటాకు రూ.200 నుండి రూ.300 వరకు నష్టం వస్తుందని తెలిపారు. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం వ్యత్యా సాలు చూపిస్తున్నదన్నారు. బాయిల్డ్, స్టీమ్, ధాన్యాన్ని మద్దతు ధర ఇచ్చి రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మే నెల 30న చింతలపూడిలో ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం ఏలూరు జిల్లా మహాసభ నిర్వహించడానికి సమావేశం తీర్మానించిందని తెలిపారు. సమావేశానికి అధ్యక్షత వహించిన రాయంకుల లక్ష్మణరావు మాట్లాడుతూ రబి పంట 60 శాతం చేతికి వచ్చిందని ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయని కారణంగా దళారులను ఆశ్రయిస్తున్నారని పండించిన పంటకు సరైన ధర లేక పెట్టుబడి ఖర్చులు కూడా రాక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మొక్కజొన్నకు క్వింటాకు రూ.1960, వరికి 75కెజి బస్తా ఒకటికి రూ.1500 మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దొంత కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలు తక్షణమే ప్రారంభించి మొక్కజొన్న, వరి కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో నాగేశ్వరరావు, గోలిమే బాల యేసు

తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం జిల్లా రెవిన్యూ అధికారి ఎవిఎస్ఎస్ మూర్తికి రైతు సంఘం నాయకులతో కలిసి సమస్యలు పరిష్కారం నిమిత్తం వినతి పత్రం అందజేశారు.

జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్‌ను పరిశీలించిన ఎస్పీ

విశాలాంధ్ర-జీలుగుమిల్లి: ఏజెన్సీలో సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఏలూరు జిల్లా ఎస్పి డి.మేరీ ప్రశాంతి అన్నారు. మంగళవారం జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్‌ను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతనంగా నిర్మించే పోలీస్ స్టేషన్ ను నిర్మాణ వేగవంతం అయ్యేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పోలీస్ క్వార్టర్స్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వహించరాదని ఆదేశించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. పోలవరం డిఎస్పి లతా కుమారి, జీలుగుమిల్లి సిఐ బి.వెంకటేశ్వరరావు, ఎస్ఐ వి. చంద్రశేఖర్, సిబ్బంది ఉన్నారు.

ఎస్.ఆర్.కె.ఆర్ విద్యార్థిని ప్రతిభ

విశాలాంధ్ర -భీమవరం: ఎస్.ఆర్.కె.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ విద్యార్థిని నూలు జోషిత జాతీయ స్థాయిలో జరిగిన హాక్తాన్ పోటీల్లో 30 వేల రూపాయల నగదు బహుమతిని సాధించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.జగపతి రాజు తెలిపారు. మంగళవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిషాంత వర్మ జోషితను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ట్రైనింగ్ అండ్ ప్లేసుమెంట్ సెల్ డీన్ డాక్టర్ కె.ఆర్.సత్యనారాయణ మాట్లాడుతూ ప్రముఖ సాఫ్టవేర్ సంస్థ వర్త్యుష జాతీయ స్థాయిలో నిర్వహించిన కోడింగ్ కాంపిటీషనులో 68 వేల మంది పాల్గొన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 100 మందిని ఎంపిక చేసి వారిని 20 బృందాలుగా ఏర్పాటు చేసి హేక్తాన్ పోటీలు నిర్వహించిందన్నారు. అందులో రెండు బృందాలను విజేతలుగా ఎంపిక చేయగా ఒక బృందంలో తమ కళాశాల విద్యార్థిని జోషిత ఉన్నారన్నారు. ఈ సందర్భంగా జోషిత మాట్లాడుతూ " గర్ల్ కెరీర్" అనే యాప్ తమ బృందం రూపొందించిందని అందువల్లే తమకి బహుమతి దక్కిందని ఆమె వెల్లడించారు. ఈ సందర్భంగా ఈసీఈ హెడ్ డాక్టర్ ఎన్ ఉదయ్ కుమార్ తదితరులు జోషితను అభినందించారు.

రహదారి మరమ్మతులు చేయించాలి

విశాలాంధ్ర - లింగపాలెం : కలరాయన గూడెంలో దాదాపు 200 ఎకరాలలోని పంట భూములలోకి వెళ్ళే దారి మరమ్మతులకు గురవ్వటంతో ఈ రహదారిని వినియోగించుకునే వారు ఇబ్బందులు పడుతున్నారు. దాదాపు మూడు కిలోమీటర్ల దూరంలో రహదారి ఉంది. దీనిపై గుంతలు పడి నడవటానికి వీలు లేకుండా ఉంది. గ్రామంలో కొందరు స్వచ్ఛందంగా రూ. 80 వేలతో కొంత దారిని ఇటీవల మరమ్మతులు చేసుకున్నారు. దీనివల్ల పూర్తి స్థాయిలో ఉపయోగంలోకి రాలేదు. ఈ రహదారిని పూర్తి స్థాయిలో మరమ్మతులు చేయాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు. నిత్యం ఈ దారిని వినియోగించుకుంటూ ఉంటామని గ్రామానికి ఉపయోగమైన మార్గమని స్థానికులు తెలిపారు. అధికారులు దీనిని మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.

విద్యా ప్రమాణాలు పెరగాలి

విశాలాంధ్ర - లింగపాలెం : విద్యా ప్రమాణాలు మెరుగుపర్చటంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని వివిధ శాఖల అధికారులు తెలిపారు. లింగపాలెం విద్యా వనరుల కార్యాలయంలో ఉపాధ్యాయులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ ఆశీర్వాదం, మండల విద్యా శాఖాధికారి రామారావు, రాష్ట్ర రీసోర్స్‌పర్సన్ పోలిరెడ్డి వెంకటరమణ పాల్గొన్నారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేసే చర్యలను ఈ సదస్సులో వివరించారు. పాఠశాలల అభివృద్ధికి విద్యార్థుల తల్లిదండ్రులను భాగస్వాములను చేయాలని అధికారులు తెలిపారు. పాఠశాల తీరుపై ఎప్పటికప్పుడు సామాజిక తనిఖీలు నిర్వహించటం వల్ల మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. కార్యక్రమంలో సీఆర్పీలు వెంకటరత్నం, కుమార మంగళం, కనకరాజు, సునీత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంచాల పంపిణీ

విశాలాంధ్ర-వీరవాసరం: దాతల సేవలను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని, దాత స్ఫూర్తిని పలువురు పెద్దలు కొనియాడారు. మండలంలోని రాయకుదురు శివారు వీరవల్లిపాలెం గ్రామ సర్పంచ్ శీలబోయిన పద్మకుమారి భర్త శీలబోయిన పాటేశ్వరరావు జయంతి సందర్భంగా తండ్రి జ్ఞాపకార్థం కుమారుడు నిరంజన్ గ్రామం లోని ప్రాథమిక పాఠశాల, అంగన్ వాడీ కేంద్రం విద్యార్థులకు సుమారుగా 80 కంచాలను సర్పంచ్ శీలబోయిన పద్మకుమారి చేతుల మీదుగా అందచేశారు.ఈ సందర్భంగా తండ్రి పాటేశ్వరరావు స్ఫూర్తిని కొనసాగిస్తున్న నిరంజన్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు నడవన దుర్గారావు, గ్రామ పెద్దలు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఇ.దుర్గారావు, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ శీలబోయిన పవన్ కుమార్, ఉప సర్పంచ్ గుబ్బల రాం ప్రసాద్, మాజీ సర్పంచ్ కడలి ఈశ్వరి, ప్రసాద్, అంగన్ వాడీ సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

గంగాధరరావుకు ఆంధ్ర రత్న పురస్కారం

విశాలాంధ- కొయ్యలగూడెం: కొయ్యలగూడెం గ్రామానికి చెందిన గుడిమెట్ల గంగాధరరావుకు హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న పొట్టి శ్రీరాములు యూనివర్సిటీలో గంగాధర రావుకు ఆంధ్ర రత్న పురస్కారాన్ని అందజేశారు. గంగాధరరావు మాట్లాడుతూ యోగ ధ్యాన మిత్ర మండల సభ్యునిగా, రోటరీ క్లబ్ నెంబర్ గా, సేవలందించినందుకు గాను 2023వ సంవత్సరానికి ఈ అవార్డును అందజేసినట్లు గంగాధరరావు తెలిపారు. గంగాధర రావుకు ఆంధ్ర రత్న పురస్కారం రావడం పట్ల రోటరీ క్లబ్ సభ్యులు, కొయ్యలగూడెం పట్టణ ప్రజలు ఆయనను అభినందించారు.

మెగా పీపుల్ సర్వే బ్రోచర్ ఆవిష్కరించిన జడ్పీ చైర్మన్

విశాలాంధ్ర - పాలకొల్లు: జగనన్నే మా భవిష్యత్తు మెగా పీపుల్ సర్వేలో ఒక కోటికి పైగా కుటుంబాలు పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని జడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్ అన్నారు. దీనికి సంబంధించిన బ్రోచర్‌ను మంగళవారం ఆయన ఆవిష్కరించారు. సర్వేలో ప్రభుత్వానికి అనుకూలంగా అందరూ మద్దతు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఎస్సీ కమిషన్ సభ్యుడు చెల్లెం ఆనంద ప్రకాష్, రఘునందన్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు తీరును పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర-ఏలూరు: వట్లూరు లోని రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలించి రైతుల నుంచి కొనుగోలు చేస్తున్న ధాన్యం శాంపిల్స్ లోని తేమ శాతాన్ని కలెక్టర్ సమక్షంలో నిర్ధారించారు. మంగళ వారం రైతు భరోసా కేంద్రాల స్థాయిలో ధాన్య సేకరణ వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో ఉన్న సిబ్బంది గన్నీ బ్యాగులు, రవాణా , ఆన్ లైన్ విధానం, హమాలీలు తదితర అంశాలపై సివిల్ సప్లైయిస్ అధికారు లను, రైతు భరోసా సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.వట్లూరు-భోగాపురం కు చెందిన పెదచెరువును కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ పరిశీలించారు. ఈ చెరువు ఆక్రమణలకు గురవుతుందని వీటిలో చేపలు పెంచడంతోపాటు నీటిని కూడా తోడుకొని పోతున్నారని గ్రామ పెద్దలు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం కలెక్టర్ చెరువు వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. వట్లూరు గ్రామం నుంచి ప్రక్క గ్రామానికి వెళ్లే గ్రామ మధ్యలో రైల్వే ట్రాక్ ఉండడం వల్ల గేదెలు, ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఈ సమస్య నుంచి గట్టెక్కడానికి బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని గ్రామ పెద్దలు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఆర్ అండ్ బి అధికారులతో సమాలోచన చేస్తానని అన్నారు.తదుపరి వట్లూరుకి-ఏలూరుకి రహదారికి ఆనుకొని ఉన్న హౌసింగ్ బోర్డ్ స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట జిల్లా అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ అపూర్వ భరత్, సివిల్ సప్లైయిస్ జిల్లా మేనేజరు మంజూ భార్గవి, సివిల్ సప్లైయిస్ అధికారి ఆర్.ఎస్.ఎస్.రాజు, యంపిడివో నిర్మలాజ్యోతి, తహశీల్దారు విజయ కుమార్, ఆళ్ల సతీష్, ఏఇ ప్రసాద్, యంఇఓ నరసింహమూర్తి, సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మద్దతు ధరకే ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం రూరల్ : ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన పంటకు మిల్లర్ల నుంచి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం మద్దతు ధరకే కొనుగోలు చేస్తుందని ఆర్డీఓ దాసిరాజు అన్నారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నియోజక వర్గంలోని అగ్రికల్చరల్ అధికారులు, రైస్ మిల్లర్స్ వ్యవసాయ కమిటీ నాయకులతో గోనె సంచులు, మద్దతు ధర, ధాన్యం తేమ శాతం తదితర అంశాలపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డిఓ దాసిరాజు మాట్లాడుతూ రైతులకు అండగా ప్రభుత్వం ఉంటుందన్నారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం తేమ శాతం సక్రమంగా ఉంటే మద్దతు ధరకే ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని తెలిపారు. గోనె సంచులు రైతులకు సరిపడా అందుబాటులో ఉన్నాయన్నారు. కొన్ని రకాల ధాన్యాన్ని రైతులు మిల్లర్ల వద్దకు తీసుకెళుతున్న సమయంలో వారు తేమ ఎక్కువగా ఉందని సాకుతో వెనక్కి పంపించడం జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. దీనిపై సివిల్ సప్లై టెక్నికల్ సిబ్బందితో ధాన్యం తేమ శాతాన్ని పరీక్షించి మిల్లర్లకు ధాన్యాన్ని పంపేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిస్ట్రిక్ మేనేజర్ శివప్రసాద్, డిఎస్ఓ సరోజ, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ కైగాల సత్యనారాయణ, ఎడిఎ పి. మురళీకృష్ణ, సివిల్ సప్లై డిప్యూప్యూటి తహశీల్దార్ నందనరావు, మండల వ్యవసాయ అధికారి ఆర్.ఎస్.ప్రసాద్, జెడ్.పి.టి.సి. ముత్యాల ఆంజనేయులు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

విశాలాంధ్ర-ఏలూరు : పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి.ఆశ సూచించారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా స్థానిక ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నర్సింగ్ విద్యార్థులు, సిబ్బందితో అవగాహన కార్యక్రమంలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆశా మాట్లాడుతూ మలేరియా అనేది ప్రపంచ వ్యాప్తంగా 106 దేశాలలో సమస్యాత్మకంగా ఉందన్నారు. దోమతెరలు వాడడం, సాయంత్రం సమయంలో కిటికీలు వేయడం ద్వారా దోమ కాటు నుండి సంరక్షించుకోవచ్చని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ ఏ వి ఆర్ మోహన్ మాట్లాడుతూ జ్వరం వస్తే అశ్రద్ధ చేయవద్దని మలేరియా సంబంధించిన పరీక్షలు ఉచితంగా చేస్తామని తెలిపారు. జిల్లా మలేరియా అధికారి పిఎస్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ దోమ లార్వాదశలో మనం నిర్మూలించి నట్లయితే మలేరియా వ్యాధిని తగ్గించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రత్నకుమారి, డి పి ఎం ఓ డాక్టర్ బి ఈ ఎస్ జ్యోతి, హెచ్ డబ్ల్యు సి నోడల్ ఆఫీసర్ డాక్టర్ పూర్ణచంద్రరావు, అసిస్టెంట్ మలేరియా అధికారి, జె. గోవిందరావు, డిఈ ఎంఓ నాగరత్నం, ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

విశాలాంధ్ర-ఏలూరు: రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖలలో పని చేస్తున్న కాంట్రాక్ట్ సిబ్బందిని తక్షణమే రెగ్యులర్ చేయాలని జేఏసీ అమరావతి నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ కార్యాలయం వద్ద జేఏసీ అమరావతి నాయకత్వాన ఏలూరు కలెక్టర్ కార్యాలయం వద్ద కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగ సిబ్బంది సమస్యలపై ధర్నా చేశారు. ధర్నాకు జేఏసీ అమరావతి ఏలూరు జిల్లా అధ్యక్షులు కే రమేష్ కుమార్ అధ్యక్షత వహించారు. ధర్నాకు ఏఐటియుసి జిల్లా కన్వీనర్ బండి వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు ఎ. అప్పలరాజు, సిఐటియు జిల్లా కార్యదర్శి డిఎన్‌విడి ప్రసాద్, ఎస్ డబ్ల్యు ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సుందరయ్య, మద్దతుగా మాట్లాడారు. జేఏసీ అమరావతి ఏలూరు జిల్లా అధ్యక్షులు కే రమేష్ కుమార్, కార్యదర్శి బి. రాంబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ ఎన్నికల సందర్భంగా వైసీపీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే కాంట్రాక్ట్ సిబ్బందిని క్రమబద్ధీకరిస్తామని చెప్పి 4 సంవత్సరాలు కావస్తున్నా అమలు చేయకపోవ డం అన్యాయమన్నారు. కాంట్రాక్ట్ సిబ్బందిని క్రమబద్ధీకరణ చేయాలని, అవుట్సోర్సింగ్ సిబ్బందికి జీతాలు పెంచాలని, సిపిఎస్ రద్దు చేయాలని పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. పిఆర్సి బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేవరకు పోరాటం కొనసాగిస్తా మని జేఏసీ అమరావతి నాయకులు పేర్కొన్నారు. ధర్నాలో జేఏసీ అమరావతి నాయకులు సురేష్ కుమార్, ఝాన్సీ తదితరులు మాట్లాడారు.

కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలి

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: కేంద్రం మొండివైఖరి విడనాడాలని సిపిఐ పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరరావు అన్నారు. స్థానిక సిపిఐ పట్టణ కార్యాలయం కపర్ది భవనంలో మంగళవారం ముఖ్య కార్య కర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నాగేశ్వరరావు మాట్లాడుతూ మేడేను ఘనంగా నిర్వహించాలని, ప్రతి కార్యకర్త తమ ఇంటిదగ్గర జెండాను ఎగరవేయాలని కార్యకర్తలకు సూచించారు. జెండాలను పంపిణీ చేసారు. మే3న విశాఖ ఉక్కు ప్రైవేటీకర ణకు వ్యతిరేకంగా పట్టణంలో ధర్నాలు, నిరసనలు జరిపి జయప్రదం చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో అల్లం నరేంద్ర, వద్దది మేరీ, తాడికొండ గంగా భవాని, రావూరి బాబీ, నిమ్మకాయల విజయకుమార్, బైలపూడి అరుణకుమార్, గోవుల శ్రీను, కాయిల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

డీఈఈ కొండలరావు సేవలు అభినందనీయం

విశాలాంధ్ర -ఏలూరు : నీటి సరఫరా, పంపిణీ విభాగంలో పనిచేస్తున్న ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ కొండలరావు సేవలు అభినందనీయమని ఏఐటీ యూసీ జిల్లా కన్వీనర్ బండి వెంకటేశ్వరరావు అన్నారు. నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ పిలగల కొండలరావు షష్టిపూర్తి కార్యక్రమాన్ని ఏలూరు కోట దిబ్బ సర్వీస్ లో మంగళవారం ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) నాయకులు ఘనంగా నిర్వహించారు. కొండలరావుకి ఏఐటియుసి జిల్లా కన్వీనర్, యూనియన్ గౌరవాధ్యక్షులు బండి వెంకటేశ్వర రావు, యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎ. అప్పలరాజు, నీటి సరఫరా ఏఈ సాయి, ఫిట్టర్ సిహెచ్ హరినాథ్, శాలువ కప్పి, పూలమాల వేసి సత్కరించారు. ఇంజనీరింగ్ విభాగనకు చెందిన అనేక మంది ఉద్యోగ సిబ్బంది పూలదండలు, పుష్ప గుచ్చాలు, శాలువలతో సన్మానించి కొండలరావుకు షష్టిపూర్తి శుభా కాంక్షలు తెలుపుతూ అభినందించారు. కొండలరావు చే 60వ జన్మదినోత్సవ కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కొండలరావు నగర ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా ఎన్నో సేవలు చేస్తున్నారన్నారు.

రెండు పూటల పని విధానం రద్దు చేయాలి

విశాలాంధ్ర - పెంటపాడు : జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో రెండుపూటలు పని విధానం రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కళింగ లక్ష్మణ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కస్పాపెంటపాడు గ్రామంలో ఉపాధి కూలీలను కలిసి పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కళింగ లక్ష్మణరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల జీవన విధానాన్ని విచ్చిన్నం చేసేందుకు ప్రయత్నిస్తున్నదన్నారు. ఉపాధి పని ఉదయం 3 గంటలు, సాయంత్రం 3 గంటలు పని చేయడం వల్ల ఉపాధి కూలీలకు భారంగా మారుతుందన్నారు. గ్రామానికి సుమారు 6 కిలోమీటర్ల దూరంలో ఉపాధి హామీ పనులు నిర్వహించడం వల్ల ఆ ప్రాంతానికి రోజుకు 2 సార్లు వెళ్ళేందుకు ఉపాధి కూలీలు అవస్తలు ఎదుర్కొంటున్నారన్నారు. ఉపాధి కూలీలకు సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

నిరుపేదల ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

- అధికారులు ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి
- పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ ప్రశాంతి

విశాలాంధ్ర - గణపవరం: నిరుపేదల ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని, ఇళ్ల నిర్మాణం పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పశ్చిమగోదావరి జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళ వారం గణపవరం మండలం గణపవరం, పిప్పర గ్రామాల్లో జగనన్న లే అవుట్ లను ఆకస్మిక తనిఖీలు చేసి ,జిల్లా కలెక్టరు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. గణపవరం లే అవుట్‌లో 9 ఇళ్లు పూర్తి అయ్యాయని, 100 ఇళ్లు ఇంకా మొదలు పెట్ట లేదని,రహదారికి రూ. 30 లక్షలు మంజూరు అయ్యాయని , పిప్పర లో 33 ఇళ్లు పూర్తి అయ్యా యని ,మిగిలిన గృహాలు వివిధ దశల్లో ఉన్నాయని గృహ నిర్మాణ శాఖ పి డి జిల్లా కలెక్టరు కు వివరించారు. జిల్లా కలెక్టరు స్పందిస్తూ వెను వెంటనే రహదారి పనులు మొదలు పెట్టాలని ,ఇంకా మొదలు పెట్టని 100 గృహాలు ఆప్షన్ త్రీలో కాంట్రాక్టరు కట్టించేలా చర్యలు తీసుకోవాలని అధికారు లను జిల్లా కలెక్టరు ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట ఇన్‌చార్జి గృహ నిర్మాణ శాఖ పి డి బి.పిచ్చియ్య , గణపవరం తహశీల్దారు పి.లక్ష్మి, ఎంపిడివో జి.జ్యోతిర్మయి,గణపవరం సర్పంచ్ మూరా అలంకారం, సరిపల్లె సర్పంచ్ చనుమూరి లక్ష్మీ భవాని, డీఈ ప్రసాదు, గృహ నిర్మాణ శాఖ ,రెవిన్యూ సిబ్బంది, డిజిటల్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

భర్త కనిపించడం లేదని ఫిర్యాదు

విశాలాంధ్ర-ముసునూరు: తన భర్త కనిపించడం లేదంటూ భార్యపోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఏలూరు జిల్లా నూజివీడు డివిజన్ ముసునూరు మండలం లోపూడి హరిజన వాడకు చెందిన డోక్క ఆదిబాబు గత వారం రోజులు నుండి కనిపించడంలేదని భార్య డోక్క మేరి ముసునూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా,ఎస్ఐ యం.కుటంబరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

విశాలాంధ్ర-ఆకివీడు : విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉద్దేశంతో ఎల్ కే జి విద్యార్థులకు కూడా గ్రాడ్యుయేట్ అనే దానిపై అవగాహన కల్పించాలని ఆకివీడు నారాయణ విద్యా సంస్థల ప్రిన్సిపల్ గోవింద రాజులు అన్నారు. మంగళవారం ఆకివీడు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఫంక్షన్ హాలులో నారాయణ విద్యాసంస్థ ఫేర్వెల్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోవిందరాజులు మాట్లాడుతూ విద్యారంగంలోనే కాకుండా అన్ని విధాలుగా విద్యార్థులకు వారి ఎదుగుదలపై అవగాహన కల్పించి ఉన్నత శిఖరాలకు చేరుకోవలసిన బాధ్యత తీసుకోవడం ప్రతి ఉపాధ్యాయుడి పై ఉంటుందన్నారు. ఫేర్వెల్ డే ఫంక్షన్ లో విద్యార్థులను నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో నారాయణ స్కూల్ ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అంకితభావంతో పని చేయాలి

విశాలాంధ్ర-ఉంగుటూరు: సచివాలయ ఉద్యోగులు అంకిత భావంతో పనిచేసి ప్రజల మన్నలను పొందాలని ఉంగుటూరు గ్రామపంచాయతీ కార్యదర్శి కాకర్ల వెంకట గిరిధర్ అన్నారు. మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో సచివాలయం ఉద్యోగులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్ డి జి సర్వే , రికార్డు లు అప్డేట్ గురించి,పెండింగ్ లో ఉన్న అమ్మఒడి, చేయూత, హౌసింగ్ ఈ కేవైసీ, సచివాలయ సిబ్బంది ప్రస్తుత పనులు గురించి కార్యదర్శి గిరిధర్ సమీక్షించారు. అనంతరం గ్రామంలో సర్పంచ్ బందారు సింధు మధుబాబు , కార్యదర్శి గిరిధర్ పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆరో వార్డులో జరుగుతున్న డ్రైనేజీ పనులను వారు పరిశీలించారు. గ్రామ ఉప సర్పంచ్ పాతూరి జగదీష్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యం

విశాలాంధ- కొయ్యలగూడెం: పరింపూడి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాలను అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యమని పరింపూడి గ్రామపంచాయతీ సర్పంచ్ ముప్పిడి విజయ కుమారి పేర్కొన్నారు. పంచాయతీ నిధులు రూ.40 లక్షలతో పరింపూడి, కొయ్యల గూడెం పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్లకు, డ్రైనేజీ నిర్మాణానికి స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి మంగళవారం భూమి పూజ నిర్వహించారు, ఈ సందర్భంగా విజయ కుమారి మాట్లాడుతూ పరింపూడి పంచాయతీ అభివృద్ధికి పంచాయతీలోని అందరు ప్రజాప్రతినిధులు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. ఎంపీటీసీ సభ్యులు మట్ట వనజాక్షి, గంటా శ్రీనివాసరావు, పిఎసిఎస్ సొసైటీ అధ్యక్షులు మంతెన సోమరాజు, మాజీ ఎంపీపీ మట్ట సత్తిపండు, ఉప సర్పంచ్ సంకు కొండలరావు మాట్లాడుతూ ఏలూరు ఎంపీ, పోలవరం శాసనసభ్యుల సహకారాలతో పట్టణంలోని రూ.1కోటి నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ ఏఈ రాఘవేంద్రరావు, పర్క్ ఇన్స్పెక్టర్ మంతెన రామరాజు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కుల ధృవీకరణ పత్రాలు ఇప్పించండి

విశాలాంధ్ర - లింగపాలెం : లింగపాలెం మండలంలో దశాబ్దాల కాలం నుంచి నివసిస్తున్న రెండు కులాల వారికి కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వకపోవటంతో ఆ కులాలకు చెందిన వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో కె.గోకవరంలో నివసిస్తున్న ముదిలయార్లు, భోగోలులో రాజన్న కులానికి చెందిన వారికి కులాల గుర్తింపు లేదు. దీనిపై వీరు ప్రభుత్వాన్ని కోరుతున్నా పట్టించుకోవటంలేదని ఈ కులాల వారు ఆవేదన చెందుతున్నారు. ముదిలయార్ల కుల సమస్యపై ఎమ్మెల్యే ఎలీజా అసెంబ్లీలో మాట్లాడారు. వీరిని బీసీల కేటగిరిలో చేర్చాలని బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల్లో కోరారు. దీనిపై ప్రభుత్వం నుంచి ఎటువంటి నిర్ణయం ఇంకా రాలేదు. ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నారు. ముదిలయార్లు బీసీల కేటగిరీకి వస్తారని వీరి పూర్వీకుల వాదన. అయితే ఏ కులంగా నిర్ణయించకపోవటంతో జనరల్ కేటగిరి నమోదు చేయించుకుంటూ అవసరాలకు వినియోగిస్తున్నారు. గ్రామ సచివాలయాలు ఏర్పడ్డాక ఈ కులస్తులను బీసీ డి కేటగిరీలో చేర్చారని సంబంధిత ఉద్యోగులు పేర్కొంటున్నారు. కాని వీరికి ధృవీకరణ పత్రం ఇవ్వటంలేదు. దీంతో విద్యార్థులు ప్రభుత్వ పథకాలకు, పింఛన్లకు దరఖాస్తు చేసుకునేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత కొన్నేళ్ళుగా వీరు కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. తమను ఎస్సీ జాబితాలో చేర్చాలని అధికారులకు మొరపెడుతున్నా దీనిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవటంపై ఆవేదన చెందుతున్నారు.

27న ద్విచక్ర వాహనాల వేలం

విశాలాంధ- కొయ్యలగూడెం: వివిధ కేసులలో పట్టుబడిన ద్విచక్ర వాహనాలను ఈనెల 27న కొయ్యలగూడెం పోలీస్ స్టేషన్ వద్ద ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు వేలం పాట నిర్వహించనున్నట్లు ఎస్ఐ జి .జె. విష్ణువర్ధన్ తెలిపారు. ద్విచక్ర వాహనాలను కావాలనుకున్నవారు, పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే వేలం పాటలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు.

నేడు సీజ్డ్ వాహనాల వేలం

విశాలాంధ్ర-వీరవాసరం: ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలకు బుధవారం వీరవాసరం పోలీస్ స్టేషన్ ఆవరణలో వేలం పాట నిర్వహించనున్నట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు ఆసక్తి గల వారు ఈ వేలంపాటలో పాల్గొనవచ్చని తెలిపారు.

మొక్కజొన్నకు గిట్టుబాటుధర కల్పించాలి

విశాలాంధ్ర- ముసునూరు: రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్న పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని టిడిపి తెలుగుయువత రాష్ట్ర ఆర్గ నైజింగ్ సెక్రటరీ గద్దే రఘుబాబు రైతులతో కలిసి ప్రభుత్వాన్ని వేడుకున్నారు.మంగళవారం మండలంలోని గుళ్లపూడి శివారు గుడిపాడు గ్రామంలో మొక్కజొన్న పండించిన పంట రైతులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర రూ.1960వుండగా, ప్రభుత్వం నుండి ఎవరు కోనుగోలు చేయడం లేదని దళారులు మాత్రం రూ.1700లకు మాతమే కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. తూకంలో పలు రకాల మోసాలు చేస్తున్నారని ఆరోపించారు. ఒక్కో రైతుకు ఎకరానికి సుమారు.రూ.800లు నుండి రూ.1000లు నష్టపోతున్నారన్నారు.ఇప్పటికైనా గత ప్రభుత్వం వలే సోసైటీల ద్వారా కొనుగోలు చేయాలని కోరారు.పలువురు రైతులు పాల్గొన్నారు.

ప్రవాసాంధ్రుల సంక్షేమానికి అవగాహన సదస్సు

విశాలాంధ్ర-తణుకు: ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ ఆధ్వర్యంలో గల్ఫ్ దేశాలకు వెళ్ళే కార్మికులు, ఉద్యోగుల సక్రమ వలసలు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రవాసాంధ్రుల సంక్షేమం, భద్రతా, అభివృద్దే లక్ష్యంగా తణుకు పట్టణంలో పద్మశ్రీ ఫంక్షన్ హాలులో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పౌరసరఫరాల, వినియోగదారుల వ్యవహారాలు శాఖ మంత్రి డాక్టర్ కారుమూరి వెంకట నాగేశ్వరరావు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏ పీ ఎన్ ఆర్ టీ ఎస్ సంస్థ ఛైర్మన్ మేడపాటి వెంకట రెడ్డి , రాష్ట్ర శెట్టిబలిజ డెవలప్మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ గుబ్బల తమ్మయ్య,పట్టణ అధ్యక్షులు మంగెన సూర్య, పట్టణ మహిళా అధ్యక్షురాలు నూకల కనకదుర్గ, ములగాల శ్రీను, వైసిపి నాయకులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వెంకటరత్నం వర్ధంతి

విశాలాంధ్ర-తణుకు: మాజీ ఎమ్మెల్యే రాధాకృష్ణ తాత ఆరిమిల్లి వెంకట రత్నం 8వ వర్ధంతి సందర్భంగా సోమవారం తణుకు నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ శాసన సభ్యులు రాధాకృష్ణ వేల్పూరు గ్రామంలో గల వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ ఆరిమిల్లి వెంకటరత్నం వేల్పూరు గ్రామ సొసైటీ అధ్యక్షులుగా, రైతు సంఘం అధ్యక్షులుగా సర్పంచ్‌గా అనేక బాధ్యతలు చేపట్టి వేల్పూరు గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన వ్యక్తి వెంకటరత్నం అన్నారు. వేల్పూరు గ్రామంలో ప్రైమరీ, హైస్కూల్, వెటర్నరీ హాస్పిటల్,పిహెచ్‌సి హాస్పిటల్ స్థాపనకు కృషి చేశారని కొనియాడారు. అభివృద్ధి కార్యక్రమాలలో తనదైన శైలితో ఒక ముద్ర వేసుకున్నారని గుర్తు చేసుకున్నారు. అనంతరం వేల్పూరు గ్రామంలో పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరిమిల్లి తాతారావు, గుణం మోహన్ రావు ,వల్లూరి రమేష్ వేల్పూరు గ్రామ సర్పంచ్ విశ్వనాథం కృష్ణవేణి, టిడిపి గ్రామ అధ్యక్షులు రెడ్డి కేశవ,రెడ్డి నరేంద్ర ప్రసాద్, వల్లూరు మోహన్ ,గుప్తులు రంగారావు ,సాదే శామ్యూల్ రాజు , బోళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అప్పులు ఫుల్.. అభివృద్ధి నిల్

విశాలాంధ్ర - కుక్కునూరు : రాష్ట్రంలో అప్పులు తప్ప అభివృద్ధి లేదని, దేశంలోని అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ నేడు అధమ స్థానంలోకి నెట్టి వేయబడిందని టిడిపి పోలవరం నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాస్ అన్నారు.మంగళవారం కుక్కునూరు మండలం, దామరచర్ల గ్రామంలో జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్నారు. నేరుగా ప్రజల వద్దకు వెళ్లి వైసీపీ పాలనలో ఒకవైపు పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ నిత్యావసర, ధరలు, విద్యుత్, ఆర్టీసీ చార్జీలు , మరోవైపు పన్నుల రూపంలో ప్రజల నుండి జగన్ రెడ్డి డబ్బులు వసూలు చేస్తూ తన జేబులు నింపుకుంటున్నాడని ప్రజలకు సంక్షేమం పేరు చెప్పి సంక్షోభం కలిగిస్తున్నాడని వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరరావు, ఏలూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు కుచ్చర్లపాటి అప్పలరాజు, సీనియర్ నాయకులు కోటగిరి సత్యనారాయణ, చుంచు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులపై కక్ష సాధింపు తగదు

విశాలాంధ్ర - పాలకొల్లు: పర్యవేక్షణ పేరుతో ఉపాధ్యాయులపై రాష్ట్ర విద్యా శాఖ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ చర్యలను ఫ్యాప్టో తీవ్రం గా ఖండించింది. దీనికి వ్యతిరేకంగా ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా యలమంచిలి మండలంలోని పలు పాఠశాలల ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులు నిర్వహించారు. ఈ సందర్భం గా యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి పి.క్రాంతి కుమార్ మాట్లాడుతూ పాఠ్య పుస్తకాలు సకాలం లో ఇవ్వలేదని, ఇచ్చిన పుస్తకాలు కూడా విడతల వారీగా ఇవ్వడం, కొన్ని పుస్తకాలు విద్యా సంవత్సరం పూర్తికావచ్చినా ఆ పుస్తకాలు రాకపోవడం దారుణమన్నారు. రేపు తాలూకా కేంద్రాలలో జరిగే నిరసనలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షులు ఈడీవీ ప్రసాద్, ఆఫీస్ బేరర్లు సరళ్ళ లక్ష్మి, కుడిపూడి సత్యనారాయణ, గుత్తిందీవి శ్రీనివాసరావు, మల్లుల శ్రీధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాతాజీ ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలి

విశాలాంధ్ర-ఆకివీడు : శ్రీగురుదత్త జయలక్ష్మి మాతాజీల ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని మాజీ ఎంపీటీసీ సభ్యులు నంద్యాల సీతారామయ్య శ్యామల అన్నారు. మంగళవారం జయలక్ష్మి మాతాజీ జయంతి వేడుకలు శ్రీకృష్ణ జయలక్ష్మి మాతాజీ మందిరం కుప్పనపూడి వారి ఆధ్వర్యంలో నంద్యాల సీతారామయ్య నివాసం వద్ద భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. జై లక్ష్మీ మాతాజీ జయంతి సందర్భంగా హనుమాన్ చాలీసా పారాయణం,పూర్ణాహుతి, శ్రీకృష్ణ పూజ పురోహితుడు గూడూరి శివ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేశిరెడ్డి మురళి, గుండా సుందర రామ నాయుడు, పుప్పాల సత్యనారాయణ, అందే రాజబాబు, షేక్ హుస్సేన్, గేదెల అప్పారావు, దొడ్డి జగదీష్, పుప్పాల గంగాధర్, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

కైకరంలో జగనన్న హక్కు భూ రక్షణ

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉంగుటూరు మండలం కైకరం గ్రామంలో జగనన్న భూ హక్కుభూ రక్ష కార్యక్రమంలో భాగంగా డ్రోన్ ఫ్లైయింగ్ మంగళవారం చేశారు. కార్యక్రమంలో ఉంగుటూరు జడ్పిటిసి సభ్యులు కొరిపల్లి జయలక్ష్మి శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యుడు పేడ అప్పన్న, మండల సర్వేలు వి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి నాగేందర్, వీఆర్వోలు శ్రీనివాస్, నాగేశ్వరరావు, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయరులు డ్రోన్ టీమ్ వారు పాల్గొన్నారు.

గ్రంధి శ్రీనివాస్‌ను కలిసిన జక్కంపూడి గణేష్

విశాలాంధ్ర -భీమవరం టౌన్: రీజినల్ జిల్లా యూత్ వైసీపీ అధ్యక్షులు జక్కంపూడి గణేష్ మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా యూత్ కమిటీల నియామకంపై చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు యువత కృషి చేయాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్ విద్యార్థుల సంక్షేమానికి వేలకోట్ల నిధులు ఖర్చు చేస్తున్నారని పేర్కొన్నారు. పార్టీలో యువత విభాగం కీలకంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కుచ్చనపల్లి విల్సన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర - గణపవరం: ప్రపంచ మలేరియా దినోత్సవ సందర్భంగా మంగళవారం గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు డాక్టర్ పి.సంతోష్ నాయుడు, డాక్టర్ పి.కిరణ్మయి ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవం నిర్వహించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, దోమ కాటు గురి కాకుండా దోమతెరలు వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ జె. విల్సన్ బాబు, ఆశా కార్యకర్తలు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. మండలంలో సిహెచ్ అగ్రహారం గ్రామంలో ప్రపంచ మలేరియా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సహాయకుడు నామాల రాజు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉంగుటూరులో: ఉంగుటూరు మండలం చేబ్రోలు ఆరోగ్య ప్రాథమిక కేంద్రంలో మంగళవారం ప్రపంచ మలేరియా దినోత్సవం నిర్వహించారు. ఉంగుటూరు తహసీల్దార్ ఏవీ రమణారావు, ఆసుపత్రి వైద్యాధికారులు కె. సుబ్బరాజు వర్మ, శ్రావణ్ రెడ్డిలు పాల్గొన్నారు. ఆరోగ్య , ఆశా కార్యకర్తలతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. దోమలు ప్రబల కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. హెల్త్ ఎడ్యుకేటర్, సూపర్వైజర్లు, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

నిడమర్రులో:మండల కేంద్రమైన నిడమర్రు గ్రామంలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా అవగాహన, ర్యాలీ మంగళవారం నిర్వహించినట్లు నిడమర్రు మండలం పెద్ద నింద్రకొలను పీహెచ్ సి వైద్యాధికారిణి డాక్టర్ పి తేజశ్రీ తెలిపారు.ఆమె మాట్లాడుతూ జాతీయ కీటక జనిత వ్యాధి నియంత్రణ కార్యక్రమంలో భాగంగా ప్రతి సంత్సరం ఏప్రిల్ 25 వ తేదీన ప్రపంచ మలేరియా దినోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.దోమలద్వారా మలేరియా వ్యాధి ఒకరి నుండి ఇంకొకరికి వ్యాపిస్తుందని ,దోమల నియంత్రణ మనందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి వివి ప్రకాష్, తహసిల్దార్ బి. సాయిరాజ్, పీహెచ్ సి విస్తరణ అధికారి ఎం. జగ్గారావు, ఏ ఎన్ ఎం లు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

టి నరసాపురంలో:దోమ తెరలు వినియోగంతోనే మలేరియాకు అడ్డుకట్ట వేయవచ్చునని బొర్రంపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ షేక్ ఇమాంబి తెలిపారు. ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి వైద్యాధికారినీ ఆధ్వర్యంలో సిబ్బంది గ్రామంలోని పుర వీధుల్లో మంగళవారం ర్యాలీ నిర్వహించి, మలేరియా చోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యాధి లక్షణాలు తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ఎండి శుభాన్ బెగ్, సిహెచ్ కృష్ణవేణి, ఎంఎల్ హెచ్ పిలు , హెల్త్ అసిస్టెంట్లు, జి లక్ష్మణరావు, శివప్రసాద్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కలిదిండిలో : మలేరియా వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు బి. హెచ్ ఎన్ ప్రసాద్ అన్నారు. మంగళవారం కలిదిండిలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితో కలసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడ అనా ఫిలిస్ దోమలు కుట్టడం వల్ల మలేరియా వ్యాధి వస్తుందన్నారు. వర్షం, వాతావరణంలో తేమ కారణంగా మలేరియా దోమలు పెరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తేజోమణి, సిహెచ్ఓ కృష్ణ కిషోర్, హెల్త్ సూపర్వైజర్ కే. శ్రీనివాసరావు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జీలుగుమిల్లిలో: ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే వ్యాధులు దరి చేరవని జీలుగుమిల్లి వైద్యాధికారిణి జె. సుష్మ తెలిపారు. మంగళవారం ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎవరికైనా అనారోగ్యంగా ఉంటే వెంటనే ఆసుపత్రికి రావాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారిని గాయత్రి, తహసీల్దార్ గద్దం ఎలేషా, ఎంపీడీవో కే మంగతాయారు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

లింగపాలెంలో : ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని లింగపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నిర్వహించారు. మలేరియా పట్ల అవగాహనతో ఉండాలని అధికారులు ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి గిరిధర్, వైద్యాధికారి సంధ్యారాణి, తహశీల్దార్ ఆర్.వి.మురళీకృష్ణ, ఎంపిడిఓ ఆశీర్వాదం, పీహెచ్‌సి సూపర్‌వైజర్ నల్లా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

వీరవాసరంలో: మలేరియా వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ జి.మణిత్యాగి తెలిపారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మండల ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాధి లక్షణాలు, తీవ్రత, తీసుకోవల్సిన జాగ్రత్తలను ఆమె వివరించారు. అంతకుముందు ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.డి.మహేశ్వరరావు ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చికిలే మంగతాయారు, ఎఎంఓ పి.శ్రీనివాసరావు, సబ్ యూనిట్ ఆఫీసర్ కె.భాస్కరరావు, హెల్త్ సూపర్ వైజర్ జివివి.సత్య నారాయణ, వైద్యఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాళ్ళలో: కాళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రపంచ మలేరియా దినోత్సవం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కాళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎం. గులాబ్ రాజ్ కుమార్ మాట్లాడుతూ చిన్న కాటు పెద్ద ముప్పు అని చెబుతూ ప్రతి ఒక్కరు కూడా వ్యక్తిగత జాగ్రత్తలు పాటించాలని సూచించారు. దోమతెరలు వాడటం అదే రీతిగా దీర్ఘకాలంగా నిలిచి ఉన్న నీరుని తొలగించటం ,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ,చెత్తని ఎప్పటికప్పుడు తొలగించుకుంటూ మన గ్రామాన్ని పరిసరాలని శుభ్రంగా ఉంచుకుంటే దోమ కాటు బారిన పడకుండా ఉంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిహెచ్ఓ దేవర విజయవతి ఎంపీహెచ్ ఈఓ లు హరి, వెంకటేశ్వర్లు,విలియం హెన్రీ పాల్సన్ సూపర్వైజర్లు పంతగాని పరంజ్యోతి, పెద్ది సుబ్బలక్ష్మి ఎమ్మెల్ హెచ్ పి లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు తదుపరి ర్యాలీ నిర్వహించారు.

కైకలూరులో : వరల్డ్ మలేరియా డే కార్యక్రమం కైకలూరు మండల పరిషత్ అధ్యక్షులు అడివి వెంకట కృష్ణ మోహన్ అధ్యక్షతన నిర్వహించారు. ఎంపీపీ అడివి కృష్ణ మాట్లాడుతూ ప్రపంచంలో అతి భయంకరమైన వ్యాధి మలేరియా అని అన్నారు. ఇది ఆడ అనాఫిలిస్ దోమ కాటు వల్ల వస్తుందని, ఎక్కువగా మంచి నీటి వనరులో ఎరిగి గ్రుడ్లు పెట్టి వాటి సంతతిని పెంచుతాయని అన్నారు. ప్రజలు అందరు దోమ కాటుకు గురి కాకుండా తమ ఇంటి పరిసరాలు పరిశుభ్రం గా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం స్థానిక సి హెచ్ సి నుండి ర్యాలీ గా బయలు దేరి కైకలూరు మెయిన్ రోడ్, తహస్లిధార్ ఆఫీస్, మసీద్ సెంటర్ మీదుగా వెళ్లి దోమలు నిర్మూలన చర్యలు స్లోగన్ ద్వారా తెలియచేసి, మసీదు సెంటర్ నందు మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ దండే పుష్పలత,డాక్టర్లు బి.హేమలత,శంకర్ ,ఏ ఎస్ న్ మూర్తి, జి. శ్రీనివాసరావు, కనకదుర్గ,కి. తాతారావు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ,జనసేన కౌన్సిలర్లపై వివక్ష

- సమావేశంలో నిలబడి నిరసన

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం మంగళవారం మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన లక్ష్మి అధ్యక్షతన జరిగింది. కౌన్సిల్ ఆమోదం కొరకు 30 అంశాలను కౌన్సిల్ ముందుంచారు. టీడీపీ,జనసేన కౌన్సిలర్‌లు నంబూరి రామ చంద్ర రాజు, కరుటూరి రమాదేవి,జనసేన కౌన్సిలర్ వలవల తాతాజీలు ఇచ్చిన అజెండాలో 4,5,10,17 వార్డులకు చెందిన పనులను చేర్చలేదని తమపై పక్షపాతం చూపించి తమ పనులను జరగకుండా అడ్డుకుంటున్నారని సమావేశం ప్రారంభం అయినప్పటి నుండి నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెలిచి రెండు సంవత్సరాలైనా తమ వార్డుల్లో మంచినీటి సమస్య,డ్రైనేజీ,పారిశుధ్య పనులు జరగడంలేదని ప్రజలకు అవసరమైన పనులు చెయ్యకపోతే ఎలా అంటూ ప్రశ్నించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు మాట్లాడుతూ పట్టణంలో కొద్ది కొద్దిగా చేసే పనుల వల్ల ప్రజలకు ఉపయోగం ఉండదని , ఎన్నో సంవత్సరాల నుండి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రధాన రహదారులు అందరి కౌన్సిలర్ ల సహకారంతో 21,22,23,24 వార్డు ప్రజలకు మాత్రమే కాకుండా పట్టణ ప్రజలందరికీ ఉపయోగ పడేలా జేపీ సెంటర్ నుండి రావూరి జంక్షన్ వరకూ రూ.70 లక్షలతో సీసీ రోడ్డు,9 వ వార్డు బాట గంగానమ్మ లే అవుట్ నందు రూ.25లక్షలతో సీసీ రోడ్డు,12 వ వార్డు సూరపరాజు కాలనీ లోని కోర్ట్ ప్రక్క రోడ్డు కు రూ.25 లక్షలు కేటాయించినట్లు చెప్పారు.ఇంకా ఇప్పటివరకు అభివృద్ధి జరగని ప్రాంతాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. 4 వ వార్డు కు చెందిన జనసేన పార్టీ కౌన్సిలర్ వలవల తాతాజీ మీడియా తో మాట్లాడుతూ ప్రతిపక్ష కౌన్సిలర్లమైన తమపైన వివక్ష చూపిస్తున్నారని మున్సిపల్ సాధారణ నిధులలో ఒక్కో వార్డుకు రూ.10 లక్షలు ఇస్తామని చెప్పి ఇప్పుడు ఇవ్వకుండా మోసం చేశారని తెలిపారు. ఈ సందర్భంగా తమ వార్డులకు కూడా న్యాయం చేయాలని కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ పి భవానీ ప్రసాద్, ఏఈ సంధ్యా రాణి,వైస్ చైర్మన్ లు కంచర్ల వాసవీ రత్నం,మున్సిపల్ కౌన్సిలర్ లు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు పట్టించుకోని ప్రభుత్వం

విశాలాంధ్ర -కైకలూరు : పట్టణం లోని కెనాల్ రోడ్డు పెద్ద మసీదు ఎదురుగా వీధిలో టీడీపీ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. తెలుగు దేశం మండల అధ్యక్షుడు పి.త్రినాధ్ రాజు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామపంచాయతీల ద్వారా కనీసం గ్రామాల్లో రహదారులు గాని వీధిలైట్లు గాని మరమ్మతులు చేయించడం గానీ కొత్త లైట్లు వేయటం గాని ఎటువంటి అభివృద్ధి చేయడం జరగలేదన్నారు. గ్రామపంచాయతీ లకు పూర్తిగా నిధులు ఇచ్చి గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మొహమ్మద్ జానీవాణిజ్య విభాగపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల్యాద్రి, మాజీ జెడ్పిటిసి బొమ్మన బోయిన విజయలక్ష్మి, జిల్లా కార్యవర్గ కార్యదర్శి లక్ష్మి రాణి, తదితరులు పాల్గొన్నారు

వీరేశ్వరస్వామి వారికి రథం బహూకరించడం పూర్వజన్మ సుకృతం

విశాలాంధ్ర - ముమ్మిడివరం, మురమళ్ల : ఐ పోలవరం : గ్రామంలో నిత్యకళ్యాణ పచ్చతోరణంగా విరాజిల్లుతున్న మురమళ్ల శ్రీ వీరేశ్వర స్వామి వారి దేవస్థానంకి రథాన్ని బహూకరించడం మా పూర్వ జన్మ సుకృతమని స్వామి వారు ఇచ్చిన అవకాశంగా భావిస్తున్నానని స్థానిక శాసన సభ్యులు పొన్నాడ వెంకట సతీష్ కుమార్ అన్నారు. సుమారు 12 లక్షలు విలువ చేసే టేకు రథాన్ని కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం ఆలయానికి బహుకరించారు. సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన రథానికి ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ యనమండ్ర సత్య సీతారామ శర్మ, బ్రహ్మశ్రీ పేటేటి శ్యామల కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిపి అనంతరం సంప్రోక్షణ కార్యక్రమాన్ని జరిపారు. తొలుత వీరికి ఆలయ చైర్మన్ పెన్మత్స వాసురాజు, కార్యనిర్వాహణాధికారి మాచిరాజు లక్ష్మీనారాయణ అర్చకులు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం వేద ఆశీర్వచనం చేశారు. ఈనెల 24 నుండి స్వామి వారికి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆఖరు రోజు 28 వతేదీన స్వామి వారిని అమ్మవారిని రథం పై గ్రామోత్సవం నిర్వహించనున్నారు.

శ్రీమద్ జగద్గురు ఆదిశంకరాచార్యులు వారి జయంతి

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎన్‌జేపీ రాష్ట్ర అధ్యక్షులు కడియం సూరిబాబు పిలుపు మేరకు శ్రీమద్ జగద్గురు ఆదిశంకరాచార్యులు వారి జయంతి సందర్భంగా ఎన్‌జేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు దేవాదుల సూర్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో అమలాపురం కూచిమంచి వారి అగ్రహారం శ్రీ కోనసీమ శంకరమఠం వద్ద శంకరాచార్య విగ్రహానికి పూలమాలలు వేసి పూజా కార్యక్రమం నిర్వహించినారు. శంకరాచార్యులు జయంతి సందర్భంగా ప్రధాన అర్చకులు చీమలకొండ శ్రీనివాస్‌కి సత్కారం చేయబడినది. ఆదిశంకరాచార్యుల యొక్క చరిత్రను, హిందూ ధర్మ పరిరక్షణకు శంకరాచార్యులు కృషి చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గున్నేపల్లి భీమశంకర్, శంకరపు సత్యప్రసాద్, గిడ్ల సురేష్, శ్రీ కోనసీమ శంకరమఠం సెక్రటరీ విఆర్ విద్యాశంకరం, బులుసు వేగ్రేశ్వరరావు, కాండూరి సూర్యనారాయణ, వడ్లమాని రామం, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆదిశంకరాచార్య జయంతి

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లిలో జగద్గురు శ్రీశ్రీశ్రీ ఆదిశంకరాచార్య ధ్యాన మందిరంలో ఆదిశంకరాచార్య జయంతి ఉత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఒకే పానిపట్టంపై విఘ్నేశ్వరుడు శంకరాచార్యులు సరస్వతి ఉండటం ప్రత్యేకత. మహాలక్ష్మి సరస్వతికి ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు విఘ్నేశ్వరునికి గరిక పూజ నిర్వహించారు. స్థానిక వేద పండితులు కల్లూరి వెంకట సాయి శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉప్పలపాటి శ్రీమన్నారాయణ ప్రసన్న దంపతులు పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ చలంచెర్ల వీర వెంకట హరినాథ్, ఉపాధ్యక్షులు నారాయణ విశ్వేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి తోట సత్యనారాయణ, కార్యదర్శి చెరవూరి సత్యనారాయణ, గౌరవ సలహాదారు విష్ణుభట్ల రామారావు, స్థానిక నేతలు పాల్గొన్నారు ఈ సందర్భంగా భారీ స్థాయిలో అన్న సమారాధన జరిగింది.

మేడే జయప్రదం చేయాలి

విశాలాంధ్ర - కిర్లంపూడి : మేడే దినోత్సవాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బాల శ్రీను అన్నారు. స్థానిక రాజు గారి వీధిలో ఉన్న అంగన్వాడీ సెంటర్ వద్ద సిఐటియు మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షులు టి జీవా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి బాల శ్రీను ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాల శ్రీను మాట్లాడుతూ ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే 138వ వారోత్సవాలను కిర్లంపూడి మండలంలో ఉన్న అసంఘటిత కార్మికులు, వివిధ స్కీం వర్కర్లు,కార్మికులంతా కలసి జయప్రదం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు మండల కార్యదర్శి రత్నం, శుభారత్నం, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

కైకరం శివాలయంలో ఆది శంకరాచార్యుల జయంతి

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉంగుటూరు మండలం కైకరం పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి (శివాలయం) లో మంగళ వారం ఆది శంక రాచార్యుని జయంతి భక్తి శ్రద్దలతో నిర్వహించారు. స్థానిక గీతామృత వాహినీ సత్సంగం, సీతారామ గీతార్చన భజనమండలి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ఆలయ అర్చకుడు లంక రాంబాబు బ్రహ్మత్వం లో పూజ , ప్రవచనాలు , భజన కార్యక్రమాలు నిర్వహించారు. సత్సంగ వ్యవస్థాపకుడు కొట్చర్లకోట శ్రీనివాస్ కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షించారు. కార్య క్రమంలో సత్సంగ కార్యదర్శి రుద్రపాక వియ్యేశ్వర శర్మ, డాక్టర్ జే సాయిరాం, విద్యాసాగర్ శర్మ , కూన అప్పారావు, మెట్ట సత్యనారాయణ, సత్సంగ మహిళలు గ్రామస్థులు పాల్గొన్నారు. కారణ జన్ముడు ఆదిశంకరా చార్యుడు అద్వైత సిద్దాంత కర్తగా, సనాతన ఆర్ష ధర్మ సముద్ధరణ కర్త గా బహు గ్రంధ కర్తగా, భాష్య కారునిగా వాసికెక్కిన ఆది శంకరాచార్యుడుకారణ జన్ముడని వక్తలు డాక్టర్ జె సాయిరాం, విద్యాసాగర్ శర్మ పేర్కొన్నారు. ఆయన రచించిన స్తోత్రాలు నిత్య పఠనీయాలని, పంచాయతన విధానము, సంస్కరణ వాదము వసివాడనివని పేర్కొన్నారు.

కన్నుల పండువగా అమ్మవార్ల తెప్పోత్సవం

విశాలాంధ్ర-కాళ్ళ: : మండల కేంద్రమైన కాళ్ళ గ్రామంలో వేంచేసియున్న గ్రామ దేవతలు శ్రీ మహంకాళమ్మ, వెంకమ్మ అమ్మవార్ల జాతర మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా ఆలయ వెనుకవైపు ఉన్న పెదపాపాయమ్మ చెరువులో అమ్మవార్ల తెప్పోత్సవం కార్యక్రమం సోమవారం రాత్రి కన్నుల పండువగా నిర్వహించారు. గ్రామానికి చెందిన గనిశెట్టి శ్రీనివాసరావు, శ్రీదేవి దంపతులుచే వేదమంత్రాలతో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన బాణసంచా కాల్పులు భక్తులను ఆకట్టుకున్నాయి. ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించిన ఈకార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరై అమ్మవార్లను దర్శించుకున్నారు. జాతర సందర్భంగా ఆలయ ప్రాంగణంలో చలువ పందిళ్లు, వివిధ వేంకటేశ్వరస్వామి, వినాయక, కనకదుర్గమ్మ తదితర ఆకృతుల్లో లైటింగ్ ఏర్పాటు చేసారు. జాతర సందర్భంగా చుట్టుపక్కల గ్రామాలనుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లను ఉత్సవ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు. రాష్ట్రీయ రహదారి పక్కనే ఆలయం ఉండడంతో వాహనదారులకు ఇబ్బంది లేకుండా కాళ్ళ పోలీసు సిబ్బంది ట్రాఫిక్ క్రమబద్దీకరించారు.

గూడూరు-విజయవాడ మూడవ లైన్ పనులు పూర్తి చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ : విజయవాడ రైల్వే డివిజన్‌లో జరుగుతున్న ప్రాజెక్టులు, ఇతర మౌలిక సదుపాయాల పురోగతిపై ఆర్‌విఎన్‌ఎల్ అధికారులతో మంగళవారం కాన్ఫరెన్స్ హాల్‌లో డిఆర్‌ఎం శివేంద్ర మోహన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్‌ఎం గత సంవత్సరం సాధించిన మౌలిక సదుపాయాల అభివృద్ధిలో వారి మద్దతు, అద్భుతమైన పురోగతికి ధన్యవాదాలు. విజయవాడ డివిజన్‌లో ఆర్‌విఎన్‌ఎల్ ద్వారా గత సంవత్సరం 146.336 కి.మీ కొత్త మూడవ లైన్లు/డబుల్ లైన్‌లను అందుబాటులోకి తీసుకువచ్చినందుకు అభినందనలు తెలిపారు. బ్రాంచ్ లైన్, గూడూరు-విజయవాడ మూడవ లైన్‌లో పెండింగ్‌లో ఉన్న వివిధ ప్రయాణీకుల సౌకర్యాలు, ట్రాఫిక్ సౌకర్యాల పనులను పురోగతిని పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. గూడూరు-విజయవాడ మూడో లైన్ పనుల్లో భాగంగా కృష్ణా కెనాల్ జంక్షన్, నిడుబ్రోలులో చేపట్టనున్న యార్డు రీమోడలింగ్ పనులపై ఆయన సుదీర్ఘంగా చర్చించారు. స్టేషన్ భవనం, సౌకర్యాలు,ఫూట్ ఓవర్ బ్రిడ్జి ఇన్‌స్టాలేషన్‌లను పూర్తి చేయడంపై ప్రత్యేకమైన దృష్టి పెట్టాలన్నారు.వచ్చే ఏడాది నాటికి మొత్తం మూడవ లైన్ పనులను పూర్తి చేయాలని సూచించారు.సెక్షన్‌లో సమయపాలన ప్రభావితం కాకుండా దశలవారీగా నాన్-ఇంటర్‌లాకింగ్ పనులను ప్లాన్ చేసి చేపట్టాలని బ్రాంచ్ అధికారులను ఆదేశించారు.అనంతరం స్టేషన్ల వారీగా పెండింగ్‌లో ఉన్న సమస్యలపై బ్రాంచ్ అధికారులు, ఆర్‌విఎన్‌ఎల్ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరంగా చర్చించారు. సమీక్షా సమావేశంలో ఎడిఆర్‌ఎం (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) డి.శ్రీనివాసరావు, ఎం.శ్రీకాంత్ (ఆపరేషన్స్), ఆర్‌విఎన్‌ఎల్ చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ మున్నా కుమార్, ఎం. ఉమా శంకర్,బ్రాంచ్ ఆఫీసర్లు,ఇతర అధికారులు పాల్గొన్నారు.